


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 302 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 11 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

### జగన్‌పై దేశద్రోహం
# కేసు పెట్టాలి

- రాష్ట్రాన్ని దెబ్బతీసే కుట్ర చేశారు
- హోంమంత్రి వంగలపూడి అనిత



**విశాఖపట్నం,అక్షర విజేత,**
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై దేశద్రోహం కేసు పెట్టాలని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత పదిరోజులుగా భారీ వర్షాలు, వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి సహాయక చర్యలను ఎప్పటికప్పుడూ పర్యవేక్షించారని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా సహాయం అందింస్తోందని హోం మంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. మంగళవారం విశాఖపట్నంలో హోంమంత్రి అనిత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ...జగన్ రెండుసార్లు బయటికి వచ్చి తమ ప్రభుత్వంపై బురదజల్లి వెళ్లిపోయారని ఆరోపణలు చేశారు. ప్రకాశం బ్యారేజీకి పూర్తిస్థాయిలో వరద చుట్టూ ముడుతుంటే, దానిని కూడావిధ్వంసం చేయడానికి జగన్, వైసీపీ నేతలు ప్రయత్నాలు చేశారని విమర్శలు చేశారు. ఏపీలో విధ్వంసం సృష్టించడానికి బోట్లను, వదిలిపెట్టారని ఇరిగేషన్ అధికారులే చెబుతున్నారని అన్నారు. ప్రకాశం బ్యారేజీ పిల్లర్లను ఢీ కొట్టి ప్రమాదం జరిగితే, కొన్ని వేల మంది ప్రాణాలు పోయేవని హోం మంత్రి వంగలపూడి అనిత ఆందోళన వ్యక్తం

2లో

### పాడైన ఎలక్ట్రానిక్
# వస్తువులు బాగు చేయండి




- ప్రజల ఇబ్బందులను గుర్తించి పనిచేయండి
- ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో బాబు భేటీ

**విజయవాడ,అక్షర విజేత,**
ఆంధ్రప్రదేశ్‌లో గత వారం రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. వానలు ఏకధాటిగా కురవడంతో విజయవాడలోని బుడమేరు పొంగి ఉధృతంగా ప్రవహిస్తోంది. బుడమేరు ఉధృతికి లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు పూర్తిగా నీటమునిగాయి. పలువురి ఇళ్లల్లోని వస్తువులు నీటికి కొట్టుకుపోగా.. మరికొన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా పాడయ్యాయి. దీంతో బాధితులు లబోదిబో మంటున్నారు. బాధితుల సమస్యలను అధికారులు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బాధితులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఇందులో భాగంగానే మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రకాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయా కంపెనీల ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు

2




- ఐదేళ్ల జగన్ పాలన అంతా అరాచకమే
- పడవలతో ప్రకాశం గేట్లను పడగొట్టే కుట్ర
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి,అక్షర విజేత,**
ప్రకాశం బ్యారేజీ గేట్లను పడవలతో ఢీకొట్టిన ఘటన వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, నందిగం సురేష్, తలశీల రఘురాంల కుట్రేనని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గత ఐదేళ్ల జగన్ పాలన అంతా అరాచకమని మండిపడ్డారు. కుట్రలు, కుతంత్రాలతో వైఎస్ జగన్ పాలన సాగించారని విమర్శించారు. జగన్ పాలన అంతా నేరపూరితమేనన్నారు.

జాతీయ సంపదైన ప్రకాశం బ్యారేజీను కుట్రతో ధ్వంసం చేయాలనుకున్నారని, ఇది దేశ ద్రోహం నేరంతో సమానమని మండిపడ్డారు. చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయాలని కుట్ర పన్ని పడవలతో ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టేలా వ్యూహం పన్నారని ధ్వజమెత్తారు. ఆ పడవలు సరిగ్గా బ్యారేజీని ఢీకొని ఉంటే గ్రామాలన్నీ మునిగిపోయి ప్రజలు ధన, ప్రాణాలు కోల్పోయే వారన్నారు. పోలీసుల రిమాండ్ రిపోర్టులో ఇది కుట్ర అని.. ఈ ఘటన వెనుక ఎవరు ఉన్నా వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు.

### పల్నాడులో దాడులపై
# స్పందించరా



2

# జగన్‌పై దేశద్రోహం కేసు పెట్టాలి

చేశారు. ఉద్దండ రాయపురంలో ఉన్న బోట్లు అక్కడికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఈరోజు వరకు బోట్లు పోయాయని ఎవరు ఎందుకు ఫిర్యాదు చేయలేదని నిలదీశారు. వైసీపీ నేతలు నందిగామ సురేష్, తలసీల రఘురాం అనుచరులకు చెందిన బోట్లతోనే ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. క్రిమినల్ మైండ్ ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఆలోచించరనడానికి ఇదొక ఉదాహరణ అని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని వేషాలు వేసిన అవి సాధ్యం కావని అన్నారు. విపత్కర సమయంలో ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూడటం దారుణమని అన్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చినప్పటికీ.. జగన్‌కు ఇంకా బుద్ధి రావడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశద్రోహం కేసు జగన్ మోహన్ రెడ్డిపై పెట్టాలని అన్నారు. సమాజంలో తిరిగే అర్హత ఆయనకి లేదని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు.

# పల్నాడులో దాడులపై స్పందించరా

## - హోంమంత్రి అనితపై నాగార్జున ఆగ్రహం

**అమరావతి,అక్షర విజేత,**

పల్నాడు జిల్లాల్లో అధికార కూటమి ప్రభుత్వం ఇష్టానురీతిన వ్యవహరిస్తున్నారని వైసీపీ నాయకుడు , మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆరోపించారు. వైసీపీ నాయకులను భయపెట్టాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మంగళవారం పల్నాడు జిల్లాలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావుపై టీడీపీ నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పల్నాడులో జరుగుతున్న దాడులపై హోం మంత్రి అనిత ఎందుకు స్పందించడం లేదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల సమక్షంలోనే దాడులు, విధ్వంసాలు చేయడం దారుణమని ఆరోపించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు కర్రలు, రాళ్లు తీసుకుని రోడ్లపైకి వస్తుంటే వారిని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. దాడులకు పాల్పడుతున్న అధికార పక్ష నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికారం శాశ్వతం కాదు.. టీడీపీ నేతలు, కార్యకర్తలు ఈ విషయం గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి మేరుగు నాగార్జున హెచ్చరించారు . ఇదే సమయంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేసి విధ్వంసాలు చేసి భయపెట్టాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిక చేశారు. పల్నాడు జిల్లాలో వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావుపై టీడీపీ నేతలు మంగళవారం దాడికి పాల్పడ్డారు. ఈ దాడిపై మేరుగు నాగార్జున స్పందించారు. ఈ క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..'నంబూరు శంకర్రావుపై దాడి చేయడం హేయమైన చర్య. పల్నాడులో జరుగుతున్న దాడులపై హోంమంత్రి అనిత సమాధానం చెప్పాలి. హోం మంత్రి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. పల్నాడులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నేతలపై జరుగుతున్న దాడులపైన మాత్రం ఆమె మాట్లాడటం లేదు. అధికారం శాశ్వతం కాదు అది గుర్తుపెట్టుకోండి. మా పార్టీ కార్యకర్తలు, నాయకులపైన దాడులు, విధ్వంసాలు చేసి భయపెడదాం అనుకుంటే కుదరదు. పోలీసుల సమక్షంలోనే దాడి జరగటం చాలా దారుణం. మా కార్యకర్తలను కొడుతున్నారని శంకర్రావు ఎస్పీకి ఫోన్ చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ మీ కార్యకర్తలు ఎందుకు అంత మంది వచ్చారని అడుగుతున్నారు. తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు వందల మంది కర్రలు, రాళ్లు తీసుకుని రోడ్లపైకి వస్తే వాళ్లని ఎందుకు ప్రశ్నించడం లేదు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపైన దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి' అని డిమాండ్ చేశారు.

# దక్షిణ భారత హిందీ ప్రచార సభ

## - ప్రిన్సిపల్ డాక్టర్ జై నబి



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి .హిరేహాళ్ మండలం కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ జైనబి మరియు మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సాదిక్ సందర్శించి హిందీ పరీక్ష కేంద్రాన్ని బాల మేధావి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రారంభించారు . పరీక్షా కేంద్రం నందు హిందీ పరిచయ్, ప్రాథమిక మరియు మాధ్యమిక వంటి పరీక్షలకు విద్యార్థులు కట్టుకోవచ్చని తెలియజేశారు.అదేవిధంగా విద్యార్థులకు హిందీ భాష యొక్క విశిష్టత ప్రాధాన్యత వివరించారు. హిందీ భాషలో మంచి పట్టు సాధించినట్లయితే దేశంలో అనేక ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని మరియు అబ్రాడ్ వంటి దేశాలకు వెళ్లడానికి ధైర్యంగా ఉంటుందని మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సాదిక్ విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం వన్నూర్ స్వామి ప్రధానోపాధ్యాయురాలు వి. శ్యామల మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులు బాగు చేయండి

మీడియాతో మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడను వరదలు ముంచెత్తాయని.. దీంతో ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వాటి రిపేర్లు చేసే అంశంపై కంపెనీల ప్రతినిధులు బాధితులకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. వరదలతో ప్రజల ఇళ్లల్లోని ఎలక్ట్రానిక్ వస్తువులు తడిసి పాడైపోయాయని చెప్పారు. కంపెనీలు సామాజిక బాధ్యతతో బాధితుల ఎలక్ట్రానిక్ వస్తువులు రిపేర్ చేయడానికి ముందుకు రావాలని సూచించారు. స్పేర్ పార్ట్స్ డిస్కౌంట్‌లో అందించాలని విన్నవించారు. ఎలక్ట్రానిక్ కంపెనీల సేవల బృందాలు ఒకే వేదిక మీదకు వచ్చి సర్వీస్ అందిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఇప్పుడు ఆయా కంపెనీల ప్రతినిధులు స్పందించే తీరే కస్టవర్లలో ఆ కంపెనీ బ్రాండ్ నిలబడేలా చేస్తుందని అన్నారు. కంపెనీల వారిగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి అదనంగా టెక్నీషియన్లను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు విన్నవించారు. వారం రోజులు టార్గెట్ పెట్టుకుని పని చేయాలని కంపెనీల యాజమాన్యాలను సీఎం చంద్రబాబు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తితో.. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక సర్వీస్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి సేవలు అందజేస్తామని కంపెనీల ప్రతినిధులు బాధితులకు హామీ ఇచ్చారు.

## బుడమేరు కట్ట అభివృద్ధి పనులను పరిశీలించిన

# సీఎం చంద్రబాబు నాయుడు







**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

మంగళవారం నాడు సాయంత్రం శాంతి నగర్ , కవులూరు వెళ్ళే రహదారిలో బుడమేరు కట్ట పూడ్చివేత అనంతరం పనులు పరిశీలించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు కి ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు, యంపి కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు.అనంతరం కట్టపై పర్యటించి పనులు పరిశీలించారు. జరుగుతున్న పనులు గురించి అధికారులతో అడిగి సమీక్ష నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..పనికిమాలిన సాక్షి పేపర్ ను అడ్డుపెట్టుకుని చేసిన తప్పులు కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు,నేరస్తులను ఎట్టిపరిస్థితుల్లో వదిలపెట్టే ప్రసక్తే లేదు,బుడమేరు అభివృద్ధి గురించి గడిచిన ప్రభుత్వం ఏ మాత్రం కూడా పట్టించుకోలేదు,పకృతి కన్నెర చేయడం తో ఒకేసారి11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి ప్రజా జీవితం పూర్తిగా అతలాకుతలమైంది,ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు నిరంతరం శ్రమించారు. వారిని ప్రతేకంగా అభినందించారు.గడిచిన ఐదేళ్ల కాలంలో బడమేర మెత్తం కబ్జాలకు గురికావడం తో పాటు అక్రమ కట్టడాలు చెత్తా చెదారం పేరుకుపోవడం తో నేడు 6 లక్షల మంది జీవితాలు అతలాకుతలమైపోయాయి,వరదల్లో చిక్కుకున్న వారిని అదుకునేందుకు కేంద్ర హెూంశాఖ మంత్రి తో మాట్లాడి మరబోట్లు, యన్డీఆర్ యఫ్ సిబ్బంది, హెలికాప్టర్లు రప్పించి ప్రాణనష్టం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు,రాత్రింబగళ్ళ పనిచేసి సాంకేతి కనిపుణులతో లెటెస్ట్ మెటీరియల్ ఉపయోగించి రాజమండ్రి నుంచి గజ ఈతగాళ్ళను రప్పించి వరద నీటిని అపివేశాం,ఇంత కష్టపడుతుంటే వైసీపీ వాళ్ళు దుర్మార్గమైన అలోచనతో బోట్లు పంపి కృష్ణానది లో వరదను అడ్డుకునే అలోచన చేశారు,దీని వలన ప్రకాశం బ్యారేజ్ కౌంటర్ వెయిట్ లు రెండు ఇరిగిపోయాయి,ఇది జాతి ద్రోహం గా పరిగణించాలి ఒక ప్రాజెక్టును దెబ్బతీసే దుర్మార్గమైన అలచన చేశారు, దాని పరిధిలో లక్షల ఎకరాల సాగు ఉందనే అలోచన కూడా మరిచిపోయి తప్పులు చేస్తున్నారు,10రోజుల నుంచి విశ్రాంతి లేకుండా పనిచేస్తున్న వారికి పేరు పేరునా అభినందనలు,ఇంత పెద్ద విపత్తును అడ్డుకుని వరదలపై పోరాటం చేశాం. 7 వేల మంది కార్మికులతో ప్రజలకు సేవలందిస్తున్నాం,వరదల యద్దం లో గెలిచాం కానీ నష్ట నివారణ చర్య లు చేయలేకపోయాం వరదలో నష్టపోయిన ప్రతి ఒక్కరిని అదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం,ఎవ్వరు కూడా అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి వరద బాధితులకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

# కోలాహలంగా గణనాథుని నిమజ్జనం



**అక్షరవిజేత, రామకుప్పం:-**

మండల పరిధిలో మంగళ వాయిద్యములు మేళ తాళాలు డప్పుల మోతల నడుమ చిన్నారులు యువత భక్తులు గణపతి బొప్పా మోరియా గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ బాణాసంచా కాల్చుతూ ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ కోలాహలంగా గణనాథుని నిమజ్జన వేడుకలను వాడవాడలా జరుపుకున్నారు మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలను ఆయా గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగించి ధూప దీప నైవేద్యముల సమర్పించారు పలుచోట్ల కొండంత దేవునికి లడ్డు కుడుములు ఉండ్రాళ్ళు తదితర నైవేద్యములు స్వామివారికి సమర్పించి మంగళహారతులు పట్టారు స్వామి వారి విగ్రహాలను ట్రాక్టర్లు ఆటోలో ఏర్పాటు చేసుకొని చెరువులలో నిమజ్జనం కోసం తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల్లోని భక్తులు యువత పాల్గొన్నారు.

# వృద్ధుడు మృతి

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజవర్గం డి హీరేహల్ మండలం పాత హడిగిలి గ్రామానికి చెందిన హనుమంతప్ప వయసు 70 సంవత్సరాల సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వారి పొలంలో అతని భార్య గంగమ్మ, కూతురు, కొడుకు తో కలిసి వరినాట్లు నాటుతుండగా పొలం గట్టున ఎద్దులను తీసుకొని మేపడానికి వెళ్తుండగాఎద్దు హనుమంతప్పను తలతో గుద్ది కాళ్లతో తొక్కడంతో గాయాలు కలిగి, బళ్లారి విమ్స్ హాస్పిటల్ తరలించారు చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం చనిపోయారని కొడుకు బసవరాజు ఇచ్చిన మేరకు పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృతునికి నలుగురు కొడుకులు, ఒక కూతురు. ఉన్నారని ప్రజలు తెలిపారు



# వరద బాధితులకు గోపాలపురం

## నియోజకవర్గ దాతల భరోసా



**అక్షర విజేత దేవరపల్లి**

పిలుపుతో సాయం అందించిన సామాన్యప్రజలు,నాయకులు,ప్రముఖులు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో సీయం సహాయ నిధికి ? 58,58,999/- రూపాయల విరాళంవిజయవాడ కలెక్టరేట్ లో సీఎంను కలిసి విరాళం అందించిన గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, నాయకులు ఊహించని విధంగా ముంచెత్తిన వరదతో ఇబ్బంది పడుతున్న బాధితులకు అండగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపుమేరకు గోపాలపురం నియోజకవర్గ ప్రజలు, ప్రముఖులు, నాయకులు కదం తొక్కారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలో తమ వంతు సహకారంగా నియోజకవర్గ నాయకులతో కలిసి 58 లక్షల 58వేల 999 రూపాయలు సేకరించారు. విరాళాలు అందించిన దాతలు అంతా కలిసి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి సీయం సహాయ నిధికి రూ58,58,999/- అందజేశారు. ఊహించని వరదతో తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు, వరద ప్రభావిత ప్రాంతాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు, స్వార్థంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న నిర్విరామ కృషిని చూసి తమ వంతు సహాయంగా గోపాలపురం నియోజకవర్గం దాతలు భారీ విరాళాన్ని అందించారు. విపత్కర పరిస్థితుల్లో మానవత్వం చాటుకుని విరాళాలు అందించిన దాతలను, నాయకులను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

# ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసిన రూరల్ పోలీసులు

**అక్షర విజేత సాతులూరు**

నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన బేతంచర్ల హనుమంతరావు తండ్రి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాదెండ్ల పోలీసు లు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే వెంకటేశ్వర్లు 27 -8 - 2024న ఇంటికి తాళం వేసి హైదరాబాదు కు వెళ్లగా ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న నగదు దొంగలించారని 03-09-24 న ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు ఫిర్యాదుని స్వీకరించిన పోలీసులు చిలకలూరిపేట రూరల్ సీఐ బి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో నాదెండ్ల ఎస్సై పుల్లారావు మరియు సిబ్బంది 09-09-24 న గణపవరం గ్రామంలోని సినిమా హాల్ సెంటర్ వద్ద పిడుగురాళ్ల, గుంటూరు కు చెందిన వెంకటకృష్ణ, గణేష్ రెడ్డి తారసపడగ ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేశామని నేరం ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో వీళ్ల సత్తెనపల్లి ,మాచవరం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారని , ఈరోజు వీళ్ళిద్దరిని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని సీఐ సుబ్బానాయుడు తెలిపారు.




# విజయవాడ వరద బాధితులకి ముసుళ్ళకుంట గ్రామ టిడిపి ఆర్థిక సహాయం

## లక్ష రూపాయలు నగదు ఎమ్మెల్యేకు అందజేసిన నాయకులు

**అక్షర విజేత, నల్లజర్ల**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం
నల్లజర్ల మండలం ముసుళ్లకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు విజయవాడ వరద బాధితులు ఆదుకోవడం కోసం.లక్ష రూపాయలు నగదు ను సేకరించి మంగళవారం గోపాలపురం.ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కార్యాలయం వద్ద మండల పార్టీ ప్రెసిడెంట్ తాతిన సత్యనారాయణ కు అందజేశారు. ఈ సందర్భంగాటీడీపీ నాయకులు నందమూరి రామకృష్ణ, అయినపూడి రత్నకుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ. తమ పార్టీ ఎప్పుడు విజయవాడలో వరద బాధితులకు అండగా ఉంటుందని మొదటి సహాయార్థం గా తక్షణ సహాయంగా లక్ష రూపాయలను గ్రామం తరపున విజయవాడ వరద బాధితులకు స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేతుల మీదగా అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వెల్లి సుబ్బారావు, ముళ్ళపూడి ప్రభాకర్ రావు, కాకలపాటి వెంకటేశ్వరరావు, బలుసు గంగరాజు, సిరిబత్తుల త్రిమూర్తులు మారిశెట్టి సీతారాములు, పురేళ్ళ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు,



# గండి చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

## పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా.దేవరపల్లి మండలం యర్నగూడెం లోని గండి చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రశాంతిగండిచెరువుకు భారీగా వస్తున్న వరదనీరు దృష్ట్యా గట్ల పటిష్టత వంటి విషయాలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువులకు, కాలువలకు ఎక్కడైనా గండ్లు పడితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన వాటిని పూడ్చివేయాలని ఈ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు సబ్ కలెక్టర్ ఆశితోష్ శ్రీ వాస్తవ, దేవరపల్లి తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి, ఆర్ ఐ వెంకటేశ్వరరావు, వీఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.







# చీపురుగూడెం టిడిపి ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆర్థిక సహాయం




**అక్షర విజేత, నల్లజర్ల**

విజయవాడ వరదబాదితుల సహాయార్థం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ఆదేశాలు మేరకు తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలం చీపురుగూడెం గ్రామంలో టీడీపీ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ చెల్లు పెదరామన్న ఆధ్వర్యంలో గ్రామంలో టీడీపీ నాయుకులు కార్యకర్తలు విరాళం గా సేకరించిన 43200 అమౌంట్ నీ నల్లజర్ల పార్టీ ఆఫీస్ లో మండల టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ తాతి న సత్యనారాయణ , చీపురుగూడెం ఎంపీటీసీ రావూరి వెంకటరమణ పోతవరం మాజీ సర్పంచ్ పసుమర్తి రతీష్ కి అందజేశారు.

# ఇంటర్, టెన్త్ వన్ సిట్టింగ్ అడ్మిషన్లు ప్రారంభం

## ఈనెల 30 చివరి తేదీ

### దూరవిద్య కోఆర్డినేటర్ అంబటి శ్రీనివాసరావు

**అక్షర విజేత, నల్లజర్ల**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ నల్లజర్ల మండలం. దూబచర్లసంఘమిత్ర హైస్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక దూర విద్యా విధానం ద్వారా పదవ తరగతి , ఇంటర్మీడియట్ వన్ సిట్టింగ్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు స్కూల్ డైరెక్టర్, కోఆర్డినేటర్ అంబటి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆగిపోయిన వారు, గృహిణులు, ఆటో డ్రైవర్లు వ్యవసాయ కూలీలు, పరిశ్రమల్లో పని చేసేవారు, ఉద్యోగ ఉన్నతి పొందే అన్ని వర్గాల వారికి పదో తరగతి చదువుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అలాగే పది పాసై ఏ కారణం చేతనైనా ఇంటర్మీడియట్ చదవలేక పోతున్నవారు, ఇంటర్ ఒక సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 30 వ తేదీ వరకు అపరాధ రుసుం లేకుండా అడ్మిషన్ చేసుకోవచ్చని తెలియ చేశారు.



# విజయవాడ వరద బాధితులకు 50 వేలు ఆర్థిక సహాయం

## టిడిపి సీనియర్ నేత గద్దె జయ హరి దంపతులు వితరణ

**అక్షర విజేత నల్లజర్ల**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం అనంత పల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు గద్దె జయహరి జన్మదిన రోజు సందర్భంగా విజయవాడలో వరద బాధితులకు 50వేల రూపాయలను విరాళంగా అందించిన జయ హరి దంపతులు మాజీ ఎంపీపీ జమ్ముల సతీష్ చేతుల మీదుగా స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ద్వారా విరాళాన్ని వరద బాధితులకు అందిస్తామని తెలియజేసిన గ్రామ టీడీపీ నాయకులు.



# వాగులో యువకుడి గల్లంతు?గజ ఈతగాళ్లతో గాలింపు

## దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గందేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలోని గండి చెరువు బ్రిడ్జి వద్ద వాగులో యువకుడు గల్లంతు అయ్యాడని స్థానికులు.ఈతగాళ్లు సహాయంతో గండి చెరువులో గాలిస్తున్నారుసోమవారం సాయంత్రం బ్రిడ్జి సమీపంలో మోటార్ సైకిల్ అందులో సెల్ఫోన్ వాలెట్ వుండటం స్థానికులు గుర్తించారుపర్సులోని ఐడి కార్డు పరిశీలించగా సుబ్బరాయపురం గ్రామానికి చెందిన సిహెచ్ శాంతారావు గా గుర్తించారుశాంతారావు వాగులో గల్లంతు అయ్యాడని భావించి గాలిస్తున్నారుదేవరపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు




# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు





**అక్షర విజేత, దేవరపల్లి**

విజయవాడ వరద ప్రభావిత ప్రాంతంలో మంగళవారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.విజయవాడ వాంబే కాలనీలో బొడ్డు వెంకటరమణ చౌదరి తో కలిసి ముంపు కాలనీ పర్యటన చేశారు. సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించారు. ప్రభుత్వం నుండి వచ్చిన సామాగ్రిని బాధితులకు అందజేశారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసాను ఇచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించిన టిడిపినాయకులు

## ఒక లక్ష రెండు వేలు రూపాయలు విరాళం

**అక్షర విజేత, ద్వారకాతిరుమల**

వరద బాధితులు సహాయార్థం గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు పిలుపుమేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాల వెల్లువ.గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం దొరసాని పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబం సభ్యులు 102000 ఒక లక్ష రెండు వేల రూపాయలు విరాళం గామండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ అందజేసారు, వరద బాధితులకు ఉదారంగా విరాళాలు అందించిన వారినిమండల పార్టీ అధ్యక్షులు లంకాసత్యనారాయణ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు



## విజయవాడ- తూర్పు నియోజకవర్గం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి పర్యటన

# పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి పెట్టాలి

# ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, కొవ్వూరు**

కృష్ణలంక - 20 వ డివిజన్ లో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారంఆ ప్రాంతంలో ఉన్న పరిశుభ్రతపై ఆరా తీసి అక్కడ ఉన్నఅధికారులతో సాధ్యమైనంత త్వరలో ఇక్కడ ఎటువంటి చెత్త ఉండటానికి వీల్లేదని అవసరమైన సౌకర్యాలు మీకు ఏమి కావాలో ఏర్పాటు చేసే బాధ్యత నాది అంటూ అక్కడ ఉన్న సిబ్బందికి ఆదేశాలు జారీ చెయ్యటం జరిగింది. ప్రజలను ఇప్పుడి వరుకు వరద నుండి కాపాడుకున్నాముఇక నుండి ఎటువంటి అనారోగ్యాలు బారిన పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడికక్కడ పరిశుభ్రంగా ఉంచాలని సూచించటం జరిగింది. కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావుతో కొవ్వూరు నేతలు జీవి ప్రసాద్ , మద్దిపట్ల సురేష్ , కాకర్ల సత్యేంద్ర ఉన్నారు. .







# రోగులు గర్భిణీలకు రొట్టెలు,పాలు, పండ్లు పంపిణీ.

**అక్షర విజేత ,గోకవరం.**

విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా గోకవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు,గర్భిణీలకు పండ్లు, పాలు,రొట్టెలను మంగళవారం కంబాల శ్రీనివాసరావు సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు ,అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు ,గర్భిణీలకు రొట్టెలు పాలు, పండ్లను కంబాల శ్రీనివాసరావు అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ వనజ, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, సుదర్శన్,హేమంత్ రెడ్డి,ఉమా, హారిక తదితరులు పాల్గొన్నారు.ద



# బస్టాండ్‌లో టాయిలెట్

## నిర్మాణానికి గ్రామస్తులు సహకారం అందించాలి

## పార్డిండియా వ్యవస్థాపకులు బి.వి స్వామి

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం బస్ స్టాండ్ నందు టాయిలెట్స్ నిర్మాణానికి నాయకులు గ్రామస్తులు ముందుకు వస్తే సమస్య పరిష్కారం అవుతుంది. పార్డ్ ఇండియా సి.ఎస్.ఆర్ (సి ఎస్ ఆర్) ప్రాజెక్ట్ ద్వారా గ్రామ పంచాయితీ సహకారంతో టాయిలెట్ నిర్మాణం కు కృషి చేయడానికి ముందుకు వస్తుందని పార్డ్ ఇండియా వ్యవస్థాపకులు బివి స్వామి తెలిపారు.



# 150 ఎకరముల పంట నష్టం గుర్తింపు -ఎఓ కె. గంగాధర్

**అక్షర విజేత జీలుగుమిల్లి :**

ఇటీవల బంగాళా ఖతంలో ఏర్పడిన అల్పాపిడానం వల్ల ఎడతెరుపు లేకుండా కురిసిన విస్తరమైన వర్షల వల్ల జీలుగుమిల్లి మండలంలో అధిక మొత్తంలో పంట నష్టం జరిగింది.గత నాలుగు రోజులుగా మండలంలో ఎఓ కె. గంగాధర్ తన బృందం సర్వే చేయగా 150 ఎకరములు పంట నష్టం జరిగిందని, దీనిలో ఒక 120 ఎకరములు వేరుశెనగ, 25 ఎకరములు వరి, 5 ఎకరములు ప్రత్తి, ఈ పంటలను గుర్తించడం జరిగిందని,కురిసిన వర్షం వల్ల వరి పంటకు తెగుళ్ళ సంభావింపకుండా ఒక 20కేజీలు యూరియా, 20కేజీలు మ్యూరెట్ అఫ్ పోటాష్,పంటలో వెదజల్లటం ద్వారా పంటకు మరింత బలం చేకూతుందని అన్నారు.ఈ నష్టం అంతటి మీద ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. గంగాధర్, ఎన్ హెచ్ ఎ పి. రఘు, ఎంపీఈవో ఎస్.సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు ఎస్. సీతారామయ్య, రైతులు పాల్గొన్నారు.



# వరద సహాయక కార్యక్రమాలు జోరుగా.........





**అక్షర విజేత కోటనందూరు.**
పెరుమాళ్ళపురం పంచాయితీ పరిధిలో గల బుచ్చియ్యపేట,ఆవుల మంద,చింతకాయలు పేట,పెరుమాళ్ళపురం, తలపంటీపేట ఆవర్ధాలపాడు గ్రామాలలో వరద ప్రభావిత ప్రాంతాలు ముంపు బారిన పడిన నేపథ్యంలో ఎమ్మెల్యే యనమల దివ్య ఆయా గ్రామాల్లో సహాయక పనులను చేపట్టాలని ఆదేశించారు. ఇందులో భాగంగా వరద నీరు బయటకు పోయేలా డ్రైన్ల తవ్వకం పనులుశరవేగంగాజరుగుతున్నాయి పెరుమాళ్ళపురంలో రోడ్డుకు ఇరువైపులా తవ్విన డ్రైన్ లను యనమల రాజేష్ .. తహాశీల్దార్ మురార్జీతో కలిసి పరిశీలించారు వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు... ఈ కార్యక్రమంలో కొయ్య కేశవ చొక్కా అప్పారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం

**- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**- గతంలో ఒక లెక్కా, ఇప్పుడు నుంచి మరో లెక్క అధికారులకు హెచ్చరిక నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**అక్షరవిజేత,నంద్యాల :**
కొందరు అధికారులు గత ప్రభుత్వ మైకంలోనే ఉన్నారనీ, వాటినుండి బయటపడాలని, గతం ఒక లెక్కా, ఇప్పటి నుంచి మరో లెక్క అని, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులందరం నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశా కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటనరీ హాల్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశా కమిటీ సమావేశం జరిగింది.దిశా కమిటీ కన్వీనర్,నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భారత ప్రభుత్వ గ్రామీనాభివృద్ధి శాఖ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు నంద్యాల జిల్లాలో సక్రమంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా సంబంధిత అధికారులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు, జరుగుతున్న పనుల పురోగతి, ఎక్కడైనా ఆలస్యంకు గల కారణాలు ఎంపీ శబరికి నివేదిక రూపంలో అందజేసి కేంద్రం ద్వారా పెండింగ్ నిధులు రాబట్టేందుకు, కొత్త పథకాల మంజూరుకు సంహకరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కోరారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని పలువురు ఎంపీపీలు ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి దృష్టికి తెచ్చారు. వీటిని పరిష్కరించి, అన్ని గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూస్తామన్నారు. జిల్లా కేంద్రం నంద్యాలలోనే కేంద్రీయ విద్యాలయం, నవోదయ స్కూల్ మంజూరుకు కృషి చేస్తానని ఎంపీ శబరి చెప్పారు.గత వైసీపీ పాలనలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఒక విద్యాశాఖ నుంచే పనులు సకాలంలో పూర్తి చేయనందున 700 కోట్ల రూపాయలు వెనక్కు వెళ్ళాయని, ఆ తప్పు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని శాఖలు సకాలంలో పనులు పూర్తి చేసి ఎక్కువ నిధులు రాబట్టేందుకు అధికారులు పనిచేయాలని ఎంపీ శబరి కోరారు. 53 శాఖల అధికారుల నివేదికలపై దిశా కమిటీ సమావేశంలో శాఖల వారిగా సమీక్షించారు గత తప్పిదాలు మళ్ళీ జరుగకుండా చూడాలనీ సమన్వయంతో జిల్లా ప్రగతికి కృషి చేద్దాం అన్నారు.ఈ దిశా సమావేశంలో కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా పరిషత్ సిఈఓ నాసరారెడ్డి,డిప్యూటీ సిఈఓ వెంకట సుబ్బారెడ్డి,అన్ని శాఖల ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






# వరద ముంపు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు - కలెక్టర్ కె.వెట్రి సెల్వి

**అక్షర విజేత వేలేరుపాడు :**
భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలను యుద్ధప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. వేలేరుపాడు మండలంలో వరదల కారణంగా ముంపునకు గురైన తోటకూరగొమ్ము, తదితర గ్రామాలను మంగళవారం కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో వరద పరిస్తితిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భద్రాచలం వద్ద గోదావరి నది వరద ఉధృతి ఎక్కువగా ఉందని, రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన దృష్ట్యా అధికారులందరూ పూర్తి అప్రమత్తతతో ఉంది ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా లోతట్టు ప్రాంతాల ప్రజలందరినీ అత్యవసరంగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, భోజన, వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. వరద ప్రభావాన్ని ప్రజలకు తెలియజేసి, వరద ముంపు ప్రాంతాలలోని ప్రజలందరూ తప్పనిసారిగా సురక్షిత ప్రాంతాలకు తరలివచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వృద్దులు, చిన్నపిల్లలు, విభిన్న ప్రతిభావంతులను సురక్షిత ప్రాంతాలకు తప్పనిసరిగా తరలించాలన్నారు. గర్భిణీలను దగ్గరలోని పీహెచ్సి లలోనికి తరలించాలన్నారు. వరద నీటి కారణంగా గ్రామాల మధ్య రహదారులకు గండి పడి రాకపోకలకు అడ్డంకులు ఏర్పడిన చోట పడవల ద్వారా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. రహదారుల రాకపోకలకు వీలులేని గ్రామాలలోని ప్రతీ కుటుంబానికి నిత్యావసర సరుకులను అందించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలోని కాజ్ వే, కల్వర్టుల వద్ద వాహనాలు, ప్రజలు ఎటువంటి రాకపోకలు లేకుండా బారికేడ్లు ఏర్పాటు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు వంటి చర్యలు తీసుసుకోవాలని, అవసరమైతే సిబ్బందిని ఏర్పాటుచేసి రాకపోకలను నియంత్రించాలన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ప్రతీ గ్రామంలోనూ వరద సమయంలో సహాయక చర్యల అమలు, పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగిందని, సదరు సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండి ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలన్నారు . ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట ఆర్డీఓ కె. అద్దయ్య , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. బాబ్జి, తహసీల్దార్, రెవిన్యూ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## క్యాన్సర్ ర్యాలీని ప్రారంభించిన పీఎంపీ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు

**అక్షర విజేత, గోకవరం.**
కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(పియంపి అసోసియేషన్) తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎమ్ నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు క్యాన్సర్ పై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించుటకు రాష్ట్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు .ప్రతి మండలం లో పీఎంపీ సభ్యులు క్యాన్సర్ నియంత్రణకు కృషి చేయాలని కోరారు.ఈ ర్యాలీ ప్రెస్ క్లబ్ నుండి మొదలై దేవిచౌక్ మీదుగా సాగింది.ముందుగా జరిగిన సమావేశంలో రాజమండ్రి కి చెందిన డెల్టా హాస్పిటల్ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో జీవనశైలిలో మార్పులు, పర్యావరణ కాలుష్యం,మధ్యపానం, ధూమపానం వంటి అలవాట్లు వలన ఎక్కువగా క్యాన్సర్ కు గురవుతున్నారని,క్యాన్సర్ ను తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభం అని అన్నారు.మరో వైద్యులు డాక్టర్ కె నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ఉండే గ్రామీణ వైద్యులు ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై అవగాహన కల్గి ప్రజలకు మేలైన వైద్య సేవలందించాలని సూచించారు.అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటి రాజు మాట్లాడుతూ ఈరోజు ప్రస్తుత జనాభాలో పదిమందిలో ఒకరు క్యాన్సర్ బారిన పడుతున్నారని,దీనిపై ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని,రాష్ట్రంలో 40 వేల నుంచి 70 వేల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని 50 వేల మంది చనిపోతున్నారని ప్రభుత్వ అంచనా అని అన్నారు. రాష్ట్ర స్థాయిలో చేసే ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా క్యాన్సర్ పై అవగాహన తో పాటు అపోహలు తొలగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం, జిల్లా కోశాధికారి పీ చిన్ని, పశ్చిమగోదావరి జిల్లా కోశాధికారి ఎమ్ జితేంద్ర, మండల కార్యదర్శి వై పవన్ కుమార్, కోశాధికారి డి నాగార్జున, కోరుకొండ మండల అధ్యక్షులు కుంచే వినోద్, కార్యదర్శి ఎస్ భాస్కర్, కోశాధికారి బీహెచ్ శివకుమార్, మాజీ కోశాధికారి జి లాజర్ లతో పాటు సభ్యులు హాజరయ్యారు.అసోసియేషన్ తరుపున 5,000/-లు గోకవరం ప్రెస్ క్లబ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజు,ప్రధాన కార్యదర్శి శివ మీడియా మిత్రులకు సహకారం అందించారు .అనంతరం వైద్యులను సభ్యులు సత్కరించారు.





## యర్నగూడెంలో శ్రీనివాస కళ్యాణం

**అక్షర విజేత, దేవరపల్లి.**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంయర్నగూడెం గ్రామంలో మంగళవారం. బాలగణపతి మండపం వద్ద కళ్యాణ వేంకటేశ్వర భజనమండలి వారిచే శ్రీనివాస కళ్యాణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శ్రీనివాస కళ్యాణం కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని మండ పెదబాబు సుజని దంపతులు ఏర్పాటు చేశారు.



# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించండి
## ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆదేశం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం పరిధిలో ఉన్న, గ్రామ సచివాలయాలు, గ్రామపంచాయతీలు వద్ద సీజనల్ వ్యాధులు వల్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని దేవరపల్లి మండల పరిషత్ అధ్యక్షుడు కేవీకే దుర్గారావు ఆదేశాల మేరకు. మంగళవారం దేవరపల్లి మండలంలోని. అన్ని గ్రామ పంచాయతీలు, మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మంచినీటి వాటర్ ట్యాంకులు వద్ద. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొన్నిచోట్ల గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆయా పంచాయతీలు వద్ద గ్రామ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.







# అంధకారంలో గురుకుల కళాశాల విద్యార్థుల భోజనం..
## పట్టించుకోని అధికార యంత్రాంగం పొంచి ఉన్న ప్రమాదం

**అక్షర విజేత అరకులోయ**
అరకులోయ అల్లూరిసీతారామరాజు జిల్లా మన్య ప్రాంతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలు గురుకుల పాఠశాలలు కళాశాలలో వరుస ఘటనలు జరుగుతున్న నిర్వాహకుల తీరులో మాత్రం ఎటువంటి మార్పు కానరావడం లేదు. ఉన్నతాధికారులు ఎన్ని హెచ్చరికలు జారీచేసిన, ప్రజా ప్రతినిధులు ఎంతగా హిత బోధ చేసిన తమకేమీ పట్టనట్లు పాఠశాలలు కళాశాలలు యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అరకులోయ పట్టణ కేంద్రంలోని గురుకుల కళాశాల ను దీనికి ప్రత్యేక నిదర్శనంగా పేర్కొనవచ్చు. ప్రతిరోజు సాయం సంధ్యా సమయంలో గురుకుల కళాశాల విద్యార్థులకు భోజనం చేస్తూఉంటారు. అయితే మంగళవారం విద్యార్థులు అంతా అంధకారంలోనే భోజనం చేయడం ఆశ్చర్యానికి గురిచేసింది. విద్యుత్ సరఫరా లేకపోతే అనుకోవచ్చు కానీ ఎటువంటి వర్షం గాలి లేకపోవడం విద్యుత్ సరఫరా నిరంతరాయిగా ఉన్నప్పటికీ కళాశాల విద్యార్థులు మాత్రం అంధకారంలోనే భోజనం చేయడం కనిపించింది. ఇటీవల డంబ్రిగూడ మండలం జాముగుడ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 61 మంది విద్యార్థినులు అస్వాస్థతకు గురి ఆసుపత్రికి చేరి చికిత్స పొంది కోలుకున్న విషయం తెలిసినదే. ఈ ఘటన మరువక ముందే అరకులోయ గురుకుల కళాశాలలో అంధకారంలో విద్యార్థులు భోజనం చేస్తున్న దృశ్యాలు విచారానికి గురిచేశాయి. అంధకారంలో భోజనం చేయడం వల్ల బల్లులు, బొద్దింకలు, ఇతర క్రిమి కీటకాలు పడి ఏవైనా అనర్థాలు సంభవిస్తే అందుకు ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఉన్నతాధికారుల పరివేక్షణ లోపం, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్య ధోరణి విద్యార్థుల ఆరోగ్యానికి శాపంగా మారుతుందని తల్లిదండ్రులు అంటున్నారు. నిర్వహణ పేరుతో వేలాది రూపాయల ఖర్చు చేస్తున్న నిర్వాహకులు డైనింగ్ హాల్లో విద్యుత్ దీపాలు అమర్చడానికి నిధులు లేవా అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారి స్పందించి అరకులోయ గురువులు కళాశాల పరిస్థితి పై సమగ్ర విచారణ చేపట్టి సత్వర చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గిరిజన సంఘాల ప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



# వరద ప్రాంతాలను సందర్శన......
## శాసనసభ్యురాలు దివ్య

**అక్షర విజేత కోటనందూరు.**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపు నాకు గురైన ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూడవల్సిన అవసరం ఉందని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు.ఆదిశగా భవిష్యత్తు ప్రణాళికలు అమలు చేసేందుకు తాను వంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.వరద ప్రాంతాలు సందర్శనలో భాగంగా ఇవాళ తుని పట్టణం కొండవారిపేట తూమును మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు తో కలిసి పరిశీలించారు.తాండవ నది ఉధృతికి ముంపు బారిన పడ్డ చెల్లి కాలనీని సందర్శించిన ఆమె పునరావాస కేంద్రానికివెళ్ళి బాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యే యనమల దివ్య భారీ వర్షాలకు నియోజవర్గం జరిగిన నష్టంపై అంచనాలు వేయాలని అధికార్లను ఆదేశించడం జరిగిందన్నారు.ప్రభుత్వ పరంగా నష్టపోయిన బాధితులను ఆదుకుంటామన్నారు.ఈకార్యక్రమంలో మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి సత్యనారాయణ, మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ,చొప్పా సత్యనారాయణ, అల్లు రాజు, సిద్ధాంతపు సత్తిబాబు,తాటిక సురేష్ దంతులూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.





# ఈ సచివాలయం అంతే అంటున్న గ్రామ ప్రజలు

- సిబ్బంది సమయానికి రారు వచ్చినా ఉండరు అంటున్న ప్రజలు
- అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు పెట్టలేనంత బిజీగా సచివాలయ సిబ్బంది.
- నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు ఎక్కడ..? ఎంపీడీఓ సార్








**అక్షర విజేత,ప్యాపిలి:** స్థానిక మండల పరిధిలోని కలచట్ల గ్రామ సచివాలయంలో ఉండాల్సింది 11 మంది ఉన్నది ముగ్గురు, 11 మంది గాను సగం మంది కూడా లేరు. మిగిలిన వారు ఎక్కడికి వెళ్లారు ఎవరికీ తెలియదు వచ్చినవారు రిజిస్టర్ లో సంతకాలు కూడా పెట్టలేదు అంటే సచివాలయానికి వచ్చినట్టా..?రానట్టా..? వస్తే సంతకాలు ఎందుకు పెట్టలేదు ఇది కలచట్ల పంచాయతీ సచివాలయం సిబ్బంది పనితీరు.. ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహిస్తే సచివాలయ ఉద్యోగులు ఇలా విధులు నిర్వహిస్తారా..? ప్రతిరోజు ఇదే తరహాలో సిబ్బంది పనితీరు ఉందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయానికి ఎప్పుడొచ్చినా ఒక్కరిద్దరూ తప్ప మిగిలిన వారు ఉండటం లేదని చెబుతున్నారు. దీంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే కలచట్ల గ్రామంలోని సచివాలయంలో 11 మంది సిబ్బందికి గాను ముగ్గురు మాత్రమే ఉండడం ఆశ్చర్యం కలిగించింది. కనీసం సగం మంది కూడా లేకపోవడంతో అనేక రకాల పనులపై అక్కడికి వచ్చిన ప్రజలు వెనుదిరిగి వెళ్లారు. ఎవరు ఎక్కడికి వెళ్లారని విషయం తెలియడం లేదు.. ఎక్కడున్నారని విషయం తెలుసుకునేందుకు కనీసం మూమెంట్ రిజిస్టర్ లో కూడా ఎవరు సంతకాలు చేయలేదు. మూమెంట్ రిజిస్ట్రేషన్ లో ముగ్గురు మాత్రమే సంతకాలు చేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ,మహిళా పోలీస్ సెలవులో ఉన్నట్లు తెలిపారు. మూమెంట్ రిజిస్టర్ లో ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, జూనియర్ లైన్మెన్ సంతకాలు మాత్రం రాసి ఉన్నారు. వచ్చి వెళ్లిన వాళ్లు మాత్రం అటెండెన్స్ రిజిస్టర్లో సంతకాలు కూడా పెట్టకుండా తమ మేధావితనం నిరూపించుకున్నారు. రిజిస్టర్లు సంతకాలు పెట్టలేనంత బిజీగా ఏం పని చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడికి వెళ్లారో తెలియదు అసలు సచివాలయానికి వచ్చారా రాలేదా వెళ్లిన వాళ్లు మూమెంట్ రిజిస్ట్రేషన్ లో వెళ్లేటప్పుడు రాసి వెళ్లాలని తెలియదా అని సిబ్బంది పనితీరుపై ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఓపక్క నిత్యం చెబుతున్న ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని ప్రతి ఒక్కరిని కూడా విధుల నుండి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.రోజు 11:30కు వస్తారు 3:00గంటలకు వెళ్తారు ఎవరు కానీ సమయపాలన పాటించరు సచివాలయాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో సార్ ని కోరుతున్నాం అంటున్న స్థానిక ప్రజలు.

# రామసముద్రం చెంబకురు రోడ్డులో

**అక్షర విజేత రామసముద్రం సెప్టెంబర్**
అమరావతి కాలేజ్ వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో పెద్దకురుపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ కాలుకు తీవ్ర గాయాలు కావడంతో రామసముద్రం ఆసుపత్రి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.





# కోటనందూరు మండల సర్వసభ్య సమావేశం

**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా, కోటనందూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లగుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు దుమ్మా కొట్టారు. ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ ఏజెండా సమావేశంలో ప్రవేశపెట్టగా దానిపై చర్చ కొనసాగింది. వివిధ శాఖ అధికారులు ఈ మూడు నెలల కాలంలో వారి యొక్క అభివృద్ధిని తెలియపరిచారు. వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో 10,040 ఎకరాలు సాగు చేశారని, 95% ఈక్రాప్ నమోదు చేసుకున్నారని, గత మూడు రోజులుగా కురిచిన భారీ వర్షాలకు 690 ఎకరాలు వరి పంట పాడైందని వివరించారు. వైస్ ఎంపీపీ కొరుప్రోలు రమణమ్మ కృష్ణ మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందటం లేదని ప్రశ్నించగా ఎరువులు కొరత లేకుండా చేస్తామని తెలియజేశారు. విద్యాశాఖ నుండి ఎంఈఓ రామశేఖర్ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభ సమయంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ ఏర్పాటు చేసి చేశామని, బుక్స్, బ్యాగులు సకాలంలో అందజేశామని తెలియజేశారు. విద్యాశాఖలో ప్రజాప్రతినిధులను పిలవలేదని వైస్ ఎంపీపీ నిలదీశారు. మధ్యాహ్నం భోజన కార్మికుల వేతనాలు చెల్లించలేదని, వీరిని విధులు నుండి ఎందుకు తొలగించారని భీమవరపుకోట సర్పంచ్ జగటాల వీరబాబు నిలదీశారు. వైద్య శాఖ నుండి డాక్టర్ యామిని కావ్య మాట్లాడుతూ మూడు నెలల కాలంలో 15 వేల మందికి ఓపి చూసామని, 95 మంది గర్భిణీలకు ప్రత్యేక పరిక్షలు నిర్వహించామని, జగన్నాధపురం గ్రామంలో వైరల్ ఫీవర్ బారిన పడినవారికి 500 మందికి ప్రత్యేక క్యాంపు నిర్వహించి చికిత్స అందించామని, 21 మందికి డెలివరీ చేశామని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మాట్లాడుతూ మండలంలో కొన్ని పనులు గుర్తించామని త్వరలో ఆ పనులు చేపడతామని అన్నారు. పంచాయతీరాజ్ డి ఈ ని పలువురు ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తూ క్రొత్తగా వచ్చి నా పనులకు పంచాయతీ తీర్మానం లేకుండా వర్క్ ప్రపోజల్స్ పంపించడం, సర్పంచ్ కి తగిన గౌరవం లేకుండా చేస్తున్నారని అన్నారు. వెలుగు డిపార్ట్మెంట్ నుండి ఏపీఎం సూర్యకుమారి లేకపోవడం వలన సీసీ వివరణ ఇస్తూ 1325 సంఘాలు ఉన్నాయని, స్త్రీ నిధి బ్లాక్ అయిందని వివరించారు. గ్రామాల్లో పని చేస్తున్న వివో ఏ లను తీసివేయడం వల్ల సర్పంచ్ వీరబాబు నిలదీయగా వివోఏలు ఆయా గ్రామ సంఘాల పరిధిలో వారి తీర్మానాలు ద్వారా వేసుకొని పని చేయించుకుంటారని తెలియజేశారు. హౌసింగ్ ఏ ఈ మాట్లాడుతూ 2020 సంవత్సరానికి ముందు కట్టి ఆగిపోయిన గృహాలకు బిల్లులు చెల్లింపు చేస్తున్నామని, 2025 వరకు కొత్త స్కీములు లేవని తెలియజేశారు. పశుసంవర్ధక శాఖ నుండి మాట్లాడుతూ మండలంలో పశువులు మేపే రైతులు 350 రూపాయలు చెల్లించి పశువులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, మండలానికి 25 పశువుల షెడ్లు వచ్చాయని ఆసక్తి ఉన్నవారు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశానికి ఆర్డబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్, సోషల్ వెల్ఫేర్, ఆర్టికల్చర్, అటవీశాఖ అధికారులు గైరాజరయ్యారు. తాండవ ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాండవ జలాశయం కొచ్చిన వరదను క్రిందికి వదలడం జరిగిందని, కొన్ని రిపేర్లకు 20 లక్షల కు ప్రపోజల్స్ ప్రభుత్వానికి పంపించడం జరిగిందని తెలియజేశారు.

ఈ సమావేశానికి తాసిల్దార్ టి సుభాష్, పంచాయతీరాజ్ డిఇ శివాజీ, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయాల సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.







# జాతీయ భారత సేవా రత్న పురస్కారంకు ఎంపికశ్రీరామ్ ఫౌండేషన్

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం శ్రీరామ్ ఫౌండేషన్ పేరుతో రాయదుర్గం అనంత జిల్లా తో పాటు కర్ణాటక పరిధిలో ఉండే అత్యవసర సమయంలో రక్తాన్ని ఏర్పాటు చేస్తూ,పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ రక్తదానం,అన్నదానం,వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలు, యాచకులకు నిరాశ్రయులకు వస్త్రాలు మరియు అన్నదానం, ఇలాంటి పనులు ఆదర్శవంతమైన కార్యక్రమాలను సమాజానికి అందిస్తున్న శ్రీరామ్ ఫౌండేషన్ ను , గుర్తించి బెంగుళూరు స్వచ్ఛందా సంస్థ అయినా సోమలరాజు ఆర్గనైజేషన్ వారు బెంగళూరు లో మా కార్యక్రమంలో భాగస్వామ్యం అయి తీసుకోవాలి అని ప్రకటన ద్వారా ఫౌండేషన్ అధ్యక్షులు శివరాజు ప్రకటన ద్వారా కోరారు...ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రోత్సాహంగా భావిస్తున్నామని రాబోయే రోజుల్లోమరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని మేము అందుకోబోయే పురస్కారాలుఅన్ని సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి దాతలకు, ప్రోత్సహించు సమాజసేవకులకు, ప్రతి ఒక్కరికి అంకితమని తెలిపారు.బెంగుళూరు కార్యక్రమంలో శ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు 14వ తేదిన పురస్కారం అందుకుంటున్నారు




# ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా" శ్రీనివాసులు ప్రసంగిస్తూ, ప్రతి మనిషి జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారని అలా సమస్యలు వచ్చినప్పుడు మానసిక దుర్భలత్వానికి లోనై ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదన్నారు. ముఖ్యంగా ఆత్మహత్యల విషయంలో యువత ఎక్కువ శాతం ఉంటారని అయితే సమస్యతో పాటే పరిష్కారంమాట్లాడుతూంది కూడా ఉంటుందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అధ్యాపకులు మాట్లాడుతూ భార్యాభర్తలు కుటుంబ కలహాలతో ఆత్మహత్యలు చేసుకోవడమే కాకుండా తమ పిల్లలను కూడా హత్య చేస్తూ ఉంటారని ఇది క్షణికావేశంలో తీసుకునే నిర్ణయమని, హత్య ఆత్మహత్య రెండు సరైనవి కాదని అన్నారు . ప్రతి జీవితము కష్టం నుంచి కష్టానికి సమస్య నుంచి సమస్యకు ప్రయాణమవుతుందని మధ్యలో అక్కడక్కడా కొద్దిసేపు మాత్రమే సుఖం ఉంటుందన్న విషయాన్ని గ్రహించాలని, కష్టాలను సమస్యలను ధైర్యంగా స్వీకరించి వాటిని అధికమించడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థులు వేదికను పంచుకుంటూ చావాలనుకునే వాళ్లు ఒకసారి హాస్పిటల్స్ కు పోయి మరణానికి దగ్గర గా ఉండి చాలా బాధను అనుభవిస్తున్న వారిని చూడాలని అప్పుడే మరణం ఎంత భయంకరంగా ఉంటుందో అర్థమవుతుందని, అప్పుడు ఆత్మహత్య ఆలోచనలు చేయరని ,ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదన్న విషయాన్ని అందరూ గ్రహించాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా" లక్ష్మీనారాయణ ,బాబు దేవదాసు , ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. నారాయణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు కండె వాగులో పడి మహిళ మృతి

**అక్షర విజేత కోటనందూరు.**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొత్త కొట్టాం గ్రామంలో ఉన్న కండె వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది.కోటనందూరు మండలం కే కొట్టాం గ్రామానికి చెందిన కోరుమిల్లి తలుపులమ్మ(60) అనే మహిళ ఈరోజు అనగా ది 10-9-2024వ తేదీ మంగళవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో కే కొట్టాం గ్రామ శివారు ఖండేవాగు వద్ద బట్టలు ఉతుకుతూ ఉండగా ప్రమాదవశాత్తు వాగులో పడి నీటిలో మునిగి చనిపోవడం జరిగిందనీ, ఈమెకు వివాహం జరిగి ఇద్దరు కుమార్తెలు సంతానం ఉన్నారని,మృతురాలు బంధువులు ఇచ్చిన రిపోర్ట్ పై కోటనందూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి బాడిని పోస్టుమార్టం నిమిత్తం తుని గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించామనీ కోటనందూరు ఎస్ఐ టి రామకృష్ణ తెలియజేశారు.



# ముంపు ప్రాంతాల్లో చుక్కనీరు కూడా నిలవకుండా చర్యలు: ప్రత్తిపాటి

**విజయవాడ ముంపు ప్రాంతాల్లో సహాయ చర్యలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి**

**అక్షర విజేత చిలకలూరిపేట**

బుడమేరు ఉద్ధృతికి విజయవాడ నగరంలో ముంపుబారిన పడిన ప్రాంతాల్లో ఎక్కడ చుక్కనీరు కూడా నిలవకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఆ మేరకే విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొన సాగుతున్నాయన్నారు. ఇదే సమయంలో సాధారణ ప్రజల నుంచి వ్యాపారవేత్తల వరకు సర్వం కోల్పోయిన వారిని ఎలా ఆదుకోవాలని ప్రభుత్వం నిశితంగా అధ్యయనం చేస్తోందన్నారు. 45వ డివిజన్ పరిధిలో సహాయక చర్యలు, పారిశుద్ధ్య పనులను మంగళవారం కూడా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షించారు. 45వ డివిజన్లో వరద బాధితుల సహాయ కార్యక్రమాల సమన్వయకర్తగా నియమితులైన ప్రత్తిపాటి మంత్రి అచ్చెన్నాయుడు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలిసి సితార కూడలి, కబేళా సెంటర్, చనుమోలు వెంకట్రావు పైవంతెన వద్ద ఔట్ఫాల్ డ్రెయిన్ను పరిశీలించారు. అనంతరం మాట్లాడిన ఆయన బుడమేరు గండ్లు పూల్చడంతో వరద ప్రవాహం తగ్గిందని, వరద ముంపునకు గురైన పలు ప్రాంతాలు తేరుకుంటున్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు, అనారోగ్యాలు వంటివి ప్రబలకుండా చుక్కనీరు కూడా నిల్వకుండా చర్యలు చేపట్టామన్నారు. పలు కాలనీల్లో ఇళ్లల్లోని వరద, బురద, ఇసుక మేటలు, వ్యర్థాలను త్వరితగతిన తొలగించేలా అగ్నిమాపక శాఖ, పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కాల్వల్లో వ్యర్థాలను ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవిందబాబు దగ్గరుండి శుభ్రం చేయిస్తున్నారు. జోజినగర్లో స్వయంగా ప్రత్తిపాటి రంగంలోకి దిగి వ్యర్థాలను తొలగించారు. కాల్వల్లోని వ్యర్థాలను తొలగించి మురుగునీరు సజావుగా వెళ్లేలా పారిశుద్ధ్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.



## నాదెండ్ల మండలములో విస్తృతముగా
# పర్యటించిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

**అక్షర విజేతనాదెండ్ల తూబాడు సాతులూరు**

పలనాడు జిల్లా చిలకలూరిపేటకు నియోజకవర్గం పరిధిలోని నాదెండ్ల మండలంలో మంగళవారం కలెక్టర్ అరుణ్ బాబు విస్తృతముగా పర్యటన చేశారు.తొలుత నాదెండ్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు. ఆరోగ్య కేంద్రానికి రోజూ ఎంత మంది వైద్య సేవల నిమిత్తం వస్తున్నారు. వారికి అందిస్తున్న సేవల గురుంచి ఆరోగ్య కేంద్ర సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు.అనంతరం ఆరోగ్య కేంద్రములో అందుబాటులో



ఉన్న మందులను పరిశీలించారు. అదేవిధముగా ఆపరేషన థియేటర్ మరియు నిర్వహిస్తున్న రిజిష్టర్లను సునిసితముగా పరిశీలించారు.తదుపరి నాదెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల లో పర్యటించి మధ్యాహ్న భోజన పధకాన్ని ఉప విద్యా శాఖాధికారి వేణుగోపాల్ తో కలసి పరిశీలించారు.పిల్లలకు ప్రభుత్వ నిర్దేశిత మెనూ ప్రకారం భోజనము అందిస్తున్నారా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో ముచ్చటించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.పిల్లలుకు మంచి నీరు, పౌష్టికాహారం అందించాలన్నారు.తూబాడు, సాతులూరు సచివాలయలను ఆకస్మిక తనిఖీ.

నాదెండ్ల మండలం తూబాడు మరియు సాతులూరు సచివాలయలను ఆకస్మిక తనిఖీ చేసారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయంలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.రోజుకు ఎంతమంది సచివాలయానికి వివిధ సేవలకై వస్తున్నారు? వారి అవసరమైన సేవలపై సకాలంలో స్పందిస్తునారా వివిరాలు సేకరించారు. అదేవిధముగా పి.జి.ఆర్.యస్ లేదా సచివాలయానికి నేరుగా వస్తున్నా పిటిషన్లను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయ విధులకు గైరుహాజరు అయ్యేవారిపై కఠినమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమములో డిప్యూటీ డి.యం హెచ్. ఓ., డిప్యూటీ ఈ.వో., మండల రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే గ్రామం..అభివృద్ధిలో ఆమడ దూరం

**అక్షర విజేత,ప్యాపిలి:**

గ్రామం నుంచి మండలానికి చేరుకోవాలన్న అత్యవసర పరిస్థితుల్లో 108 రావాలన్న నరక యాతన అధికారులు ప్రజాప్రతినిధులు మా గ్రామం వైపు





దృష్టి సారించండి ప్యాపిలి మండలం కలచట్ల గ్రామపంచాయతీ అభివృద్ధికి అమాడ దూరంలో ఉన్నది. అధికారుల నిర్లక్ష్యమో.. ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యమో.. కానీ గ్రామపంచాయతీలో ఈ గ్రామం మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. ఈ గ్రామంలో సుమారుగా350 ఇండ్లకు పైగా ఇల్లు ఉండడంతో పాటు కడమకుంట్ల కు వెళ్లే దారి చాలా ఇబ్బంది గా ఉంది అని గ్రామవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ గ్రామంలో తాగునీటి ట్యాంకర్ ఏర్పాటు చేశారు. ఆ ట్యాంకర్ చుట్టూ నేటికీ డ్రైనేజీ నీరు నిలిచి నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కాలువలేదు, పారిశుద్ధ్యం ఉసే లేదు, 30 సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వాలు, పాలకులు మారినా ఈ గ్రామ స్థితిగతి మారడం లేదు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా వర్షాకాలం వస్తే ఉన్న మట్టి రోడ్డు వర్షానికి చాలా ఇబ్బంది ఉంది.అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని గ్రామాన్ని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరువైపుల వెడల్పులేక వర్షం కురిస్తే దారి బురద మయంగా మారి గుంతలు పడిప్రయాణం చేయడానికి నరకయాతన పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. బురద రోడ్డుపై కాలి నడక కూడా సాగడం లేదు వాహనాలు దెబ్బతినడం, గుంతల్లో ఇరుక్కుపోవడం, అత్యవసర అనారోగ్య సమయాల్లో హాస్పిటల్ కు సైతం వేళ్ళలేని దుస్థితి నేల్కొందంటున్నారు. గ్రామస్తులు అధికారులకు పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు.. సరైన సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నాము అని ప్రజలు వాపోతున్నారు అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్లు బాగా లేకపోవడంతో నిత్యావసర కోసం రావాలంటే వృద్ధులు, పిల్లలు, నరకయాతన పడుతున్నారు. అత్యవసర సమయాల్లో వాహనం వచ్చే పరిస్థితి లేక నరకయాతన అనుభవిస్తున్నాం. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో మన గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూన్నారు.

## అంధకారంలో గురుకుల కళాశాల విద్యార్థుల భోజనం..
# పట్టించుకోని అధికార యంత్రాంగం పొంచి ఉన్న ప్రమాదం

**అక్షర విజేత అరకులోయ**

అరకులోయ అల్లూరిసీతారామరాజు జిల్లా మన్య ప్రాంతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలు గురుకుల పాఠశాలలు కళాశాలలో వరుస ఘటనలు జరుగుతున్న నిర్వాహకుల తీరులో మాత్రం ఎటువంటి మార్పు కానరావడం లేదు. ఉన్నతాధికారులు ఎన్ని హెచ్చరికలు జారీచేసిన, ప్రజా ప్రతినిధులు ఎంతగా హిత బోధ చేసిన తమకేమీ పట్టనట్లు పాఠశాలలు కళాశాలలు యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అరకులోయ పట్టణ కేంద్రంలోని గురుకుల కళాశాల ను దీనికి ప్రత్యేక నిదర్శనంగా పేర్కొనవచ్చు. ప్రతిరోజు సాయం సంధ్యా సమయంలో గురుకుల కళాశాల విద్యార్థులకు భోజనం చేస్తూఉంటారు. అయితే మంగళవారం విద్యార్థులు అంతా అంధకారంలోనే భోజనం చేయడం ఆశ్చర్యానికి గురిచేసింది. విద్యుత్ సరఫరా లేకపోతే అనుకోవచ్చు కానీ ఎటువంటి వర్షం గాలి లేకపోవడం విద్యుత్ సరఫరా నిరంతరాయిగా ఉన్నప్పటికీ కళాశాల విద్యార్థులు మాత్రం అంధకారంలోనే భోజనం చేయడం కనిపించింది. ఇటీవల డంబ్రిగూడ మండలం జాముగుడ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 61 మంది విద్యార్థినులు అస్వాస్థతకు గురి ఆసుపత్రికి చేరి చికిత్స పొంది కోలుకున్న విషయం తెలిసినదే. ఈ ఘటన మరువక ముందే అరకులోయ గురుకుల కళాశాలలో అంధకారంలో విద్యార్థులు భోజనం చేస్తున్న దృశ్యాలు విచారానికి గురిచేశాయి. అంధకారంలో భోజనం చేయడం వల్ల బల్లులు, బొద్దింకలు, ఇతర క్రిమి కీటకాలు పడి ఏవైనా అనర్థాలు సంభవిస్తే అందుకు ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఉన్నతాధికారుల పరివేక్షణ లోపం, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్య ధోరణి విద్యార్థుల ఆరోగ్యానికి శాపంగా మారుతుందని తల్లిదండ్రులు అంటున్నారు. నిర్వహణ పేరుతో వేలాది రూపాయల ఖర్చు చేస్తున్న నిర్వాహకులు డైనింగ్ హాల్లో విద్యుత్ దీపాలు అమర్చడానికి నిధులు లేవా అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారి స్పందించి అరకులోయ గురువులు కళాశాల పరిస్థితి పై సమగ్ర విచారణ చేపట్టి సత్వర చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గిరిజన సంఘాల ప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.





## కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును అభినందించిన నారా లోకేష్





**అక్షర విజేత, కొవ్వూరు**

తూర్పుగోదావరి జిల్లాకొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావుని మంత్రి నారా లోకేష్ అభినందించారు గత కొన్ని రోజులుగా విజయవాడలో డివిజన్ 20 - కృష్ణలంక - రణధీర్ నగర్ లో వరద బాధితులకు కావలసిన సౌకర్యాలు, ప్రాథమిక అవసరాలను వరద ప్రవాహానికి నీట మునిగిన ఇళ్ళు, వాగులు శుభ్రం చేయించి దగ్గరుండి వీదుల్లో శానిటేషన్ చేయించారు ఈ సందర్బంగా కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావుని నారా లోకేష్ అభినందించారు.

## ఆల్చిపల్లి పెట్రోల్ బంకులో సింహం బాబోయ్



**రామసముద్రం, సెప్టెంబర్ 10 అక్షర విజేత.**

రామసముద్రం మండలం కమ్మవారిపల్లి సమీపం కర్ణాటక బార్డర్లోని నయారా పెట్రోల్ బంకులో సోమవారం రాత్రి సింహం సంచారం చేయడంతో పరిసర గ్రామల ప్రజలు భయాందళనకు గురవుతున్నారు. మండల పరిధిలో ఇంత వరకు ఎలాంటి క్రూర మృగాలు సంచారం లేదని, వున్నట్టుండి మృగరాజు పెట్రోలు బంకులోని సీసీ కెమెరాలో రికార్డు కావడంతో మండల ప్రజలు బెదిరిపోతున్నరు. వాలీశ్వరకొండలో నుంచి సింహం వచ్చివుంటుందని పశువుల కాపర్లు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖాధకారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై అటవీశాఖ అధికారులు చొరవ చూపి త్వరగా ప్రజలకు మనోధైర్యం ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా గణపయ్య నిమర్జనమహోత్సవం

**రామసముద్రం సెప్టెంబర్ 10 అక్షర విజేత.**

రామసముద్రం మండల పరిధి లోని మేజర్ పంచాయతీ చెంబకూరు, మాలపల్లె మానేవారిపల్లె లలో అంగరంగ వైభవంగా బొజ్జ గణపయ్యకు నిమజ్జనం జరిగింది,యువకులు ఎంతో సంతోషంగా రంగులు చళ్ళుకొని వినాయకస్వామిని గ్రామ పురవీదుల్లో ఊరేగింపు చేశారు,గ్రామాల్లో బాణా సంచాలు కాల్చి బళ్లారి డ్రమ్స్ వాధ్యాలు మధ్యయువకులు డాన్స్ వేసుకొని మహా గణపతి స్వామిని ఊరేగింపు , యువకులు మహిళలు రంగులు చళ్ళుకొని సంతోషంగా వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగాజరిగింది ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో చెరువులో వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది నిమిజ్జనం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. చెంబకూరు గణేష్ శావసమతి ఆధ్వర్యంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించి చెల్లా చెరువులో నిమర్జనం చేశారు.

